ఇబ్రహీంపట్నం బస్ స్టాండ్ వద్ద రోడ్డు ప్రమాదం

లారీ టైర్ల కింద పడి మహిళ దుర్మరణం

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త: ఇబ్రహీంపట్నం బస్ స్టాండ్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బస్టాండ్ సమీపంలో ఓ మహిళ రోడ్డు దాటుతుండగా లారీ టైర్ల కింద పడి దుర్మరణం చేందింది. ఇబ్రహీంపట్నం ఎస్ఐ మైబెల్లి తెలిపిన వివరాల మేరకు...ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ, వడ్డెర బస్తీకి చెందిన వరికుప్పల ఎల్లమ్మ (55) తన భర్త వరికుప్పల కిష్టయ్యతో కలిసి ద్విచక్ర వాహనంపై ప్రజాపాలన దరఖాస్తు చేసుకోవడానికి జీరాక్సుల తీసుకొని తిరుగు వస్తున్న సమయంలో ఎపి07టిజి3489 గల లారీ డ్రైవర్ నర్లక్ష్యంగా నడుపుతూ ద్వీ చక్ర వాహనాన్ని డీ కోట్టాడు. వెనక కూర్చున్న వరికుప్పల ఎల్లమ్మ లారీ టైర్ల కింద పడి అక్కడికక్కడే మృతి చెందింది. ద్విచక్ర వాహనం నడుపుతున్న కిష్టయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కిష్టయ్యను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతురాలు వరికుప్పల కిష్టమ్మను ఇబ్రహీంపట్నం మార్చురికి తరలించారు. కేసు ధర్యాప్తులో ఉంది.

జాతీయ మహిళా జూడో లీగ్ ఛాంపియన్‌షిప్‌కు చేవెళ్ల విద్యార్థిని

మొయినాబాద్, డిసెంబర్ 29 ప్రభాతవార్త: లక్నోలో నిర్వహించిన 3వ సౌత్ జోన్ ఖేలో ఆల్ ఇం డియా ఉమెన్స్ జూడో లీగ్ ఛాంపియన్ షిప్‌ను టిఎస్‌డబ్ల్యుఆర్ఎస్ చేవెళ్ల విద్యార్థిని దీపిక సొంతం చేసుకుంది. ఈ నెల 25 నుంచి 28 వరకు లక్నోలో జరిగిన ఉమెన్స్ జూడో లీగ్‌లో రూ.5 వేల నగదు బహుమతిని కూడా దీపిక గెలుచుకుంది. చేవెళ్ల సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్మీడి యట్ రెండవ సంవత్సరం ఎంపిసి కోర్సు చదువుతోంది. ఛాంపియన్‌షిప్‌ను సొంతం చేసుకున్న దీపికను పశ్చిమ ప్రాంతీయ సమన్వయా ధికారి డా.శారదా వెంకటేష్, అధికారులు, స్పోర్ట్స్ స్పెషల్ ఆఫీసర్ డా.రామ్ లక్ష్మణ్, ఉపాధ్యాయ, అధ్యాపక బృందం, పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి అభినందించారు.

లీగ్ ఛాంపియన్ షిప్‌ను సొంతం చేసుకున్న చేవెళ్ల విద్యార్థిని దీపిక

ప్రజాసమస్యల పరిష్కార దిశగా అధికారులు ముందుకు సాగాలి

- మంచాల సర్వసభ్యలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త: అధికారులు ప్రజాసమస్యలు పరిష్కారి దిశగా ముందుకు సాగాలని, వచ్చే ఎండాకాలంలో నీటి సమస్యలు లేకుండా చూడాలని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అధికారులను అదేశించారు. శుక్రవారం మంచాల మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... అధికారులు సమస్వయంతో పనిచేయాలని సూచించారు. విద్యా, వైద్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. వచ్చే సర్వ సభ్య సమావేశానిక అధికారులంత గ్రామాల్లోని నెల కొన్న సమస్యలు తన దృష్టి తీసుకరావాలని దీంతో ప్రభుత్వం నుంచి వచ్చే నిదులను అవసరమైన చోట సమస్యలు పరిష్కరించడానికి వీలుంటుందని చెప్పారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో సుమారు రూ. ఆరువందల కోట్లకుపైగా అప్పులు చేసిందని అవి ప్రతి ఒక్కరిపై సుమారు రూ.2లక్షలకు పై ఉన్నాయ న్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలకు ప్రజాప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఇరవై రోజుల్లో శ్రీకారం చుట్టడం అభినంధనీయమన్నారు. కార్యక్రమంలో ఎంపిపి నర్మద, మార్కెట్ కమిటీ చైర్మెన్ చంద్రయ్య, ఎంపిడిఓ శ్రీనివాస్, వివిధ గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినధులు తదితరులున్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించాలి

జడ్పి చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి

గోదుమకుంట గ్రామంలో లబ్దిదారుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్న జడ్పి చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి

కీసర, డిసెంబరు29, ప్రభాతవార్త: అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించే దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గోదుమకుంట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద లబ్దిదారుల నుండి దరఖాస్తు పత్రాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ హమీలను అమలు చేయడంలో అధికారుల పాత్ర కీలకమన్నారు. ప్రభుత్వానికి, పరిపాలనకు అధికారులు వారధిలాంటి వారని, ప్రభుత్వ పపథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి అర్హులకు అందజేయాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంటుందన్నారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్, ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ, సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సురేష్‌రెడ్డి, ఎంపిటిసి మంచాల కిరణ్‌జ్యోతి ప్రవీణ్‌కుమార్, వార్డు సభ్యులు పుట్ట బాలరాజు, చీర శేఖర్, చీర రజితశ్రీ, సామల ప్రేమ్‌నా థ్‌రెడ్డి, తాండూరి సంధ్య దశరథ, నాచారం పద్మ యాదగిరి గౌడ్, మంచాల స్వరూప పెంటయ్య, జంగం శివలింగం, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను చూసే కాంగ్రెస్‌లో చేరికలు

కీసర, డిసెంబరు29, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను చూసే వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు టిపిసిసి ఉపాధ్యక్షులు, నియోజకవర్గ ఇంఛార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. శుక్రవారం గోదుమకుంట గ్రామంలో మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు వంగేటి పర్వత్‌రెడ్డి ఆద్వర్యంలో సుమారు 160 మంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను 100 రోజుల్లో ఖచ్చితంగా అమలు చేసి చూపిస్తామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామంలోని లే అవుట్‌లలో పార్కు స్థలాలను కబ్జా చేసిన వారని చట్టరిత్యా చర్యలు తీసుకుని జైలుకు పంపుతామన్నారు. గోదుమకుంట గ్రామంలో పార్కుల స్థలాలను కబ్జా చేసిన వారు ఎవరు అనేది తమకు తెలుసునని వారిపై కఠినమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కోల క్రిష్ణయాదవ్, వైస్ ఎంపిపి జలాల్‌పురం సత్తిరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్‌రెడ్డి, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు కందాడి శివరాంరెడ్డి, ఎంపిటిసి మంచాల కిరణ్యజ్యోతి ప్రవీణ్‌కుమార్, మాజీ సర్పంచ్ మంచాల అనిత శ్రీనివాస్, వార్డు సభ్యులు సామాల ప్రేమ్‌నాథ్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు చీర కుమార్, కీసర గ్రామ శాఖ అధ్యక్షులు జూపల్లి రవీందర్, నాయకులు చీర వినోద్, చిక్కుడు రమేష్, దయానంద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గోదుమకుంట గ్రామంలో టిపిసిసి ఉపాధ్యక్షులు వజ్రేష్ యాదవ్ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వివిధ పార్టీల నాయకులు

పోటీ చేసిన అభ్యర్థులు తుది ఖర్చుల వివరాలు సమర్పించాలి

సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు ప్రేమ్‌ప్రకాశ్ మీనా, నాగ్వీ బాలసాహెబ్ బాపూరావు, పాల్గొన్న నోడల్ అధికారి శ్రీనివాస్‌మూర్తి

కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 29, ప్రభాతవార్త ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల వివరాలను రీకన్సిలేషన్ చేసి కేంద్ర ఎన్నికల కమిషన్‌కు సమర్పించటం జరుగుతుందని మేడ్చల్ జిల్లాకు నియమించబడిన కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు ప్రేమ్‌ప్రకాశ్ మీనా, నాగ్వీ బలాసాహెబ్ బాపూరావులు పేర్కొన్నారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా సహకార అధికారి, ఎన్నికల వ్యయ నోడల్ అధికారి ఆర్. శ్రీనివాస్‌మూర్తితో కలిసి పోటీ చేసిన అభ్యర్థులు, ప్రతినిధులతో వారు సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల వ్యయ ఖర్చుల వివరాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగ జరిగిన సమావేశంలో కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు ప్రేమ్‌ప్రకాశ్ మీనా, నాగ్వీ బలాసాహెబ్ బాపూరావులు మాట్లాడుతూ అభ్యర్థులు ఎన్నికల వ్యయాన్ని వారు నామినేషన్ వేసిన తేదీ నుంచి ఎన్నికల ఫలితాలు ప్రకటించిన వరకు 3వ తేదీ వరకు ఫైనల్ ఖర్చుల వివరాలను ముప్పది రోజులలో సమర్పించాలని, వాటిని పరిశీలించి కేంద్ర ఎన్నికల కమిషన్‌కు సమర్పించటం జరుగుతుందన్నారు. అభ్యర్థులు తమ పూర్తి తుది ఖర్చుల వివరాలను అందజేయాలని వారు సూచించారు. ఈ సమావేశంలో జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల అసిస్టెంట్ ఎక్సెపెండిచర్ అబ్జర్వర్లు నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్‌రాజు, అంజనేయులు, రామచంద్ర, రవి, పలువురు అభ్యర్థులు, వారి ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎన్నికల ఖర్చులను గడువులోపు సమర్పించాలి

జిల్లా వ్యయ పరిశీలకులు వినోద్ కుమార్ అహిర్వార్, ప్రియ రంజాన్ శ్రీవాస్తవ, శంకర్‌గుప్తా

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, డిసెంబర్ 29 ప్రభాతవార్త : ఎన్నికల ఖర్చులను గడువులోపు సమర్పించాలని జిల్లా వ్యయ పరిశీలకులు వినోద్ కుమార్ అహిర్వార్, ప్రియ రంజాన్ శ్రీవాస్తవ, శంకర్‌గుప్తాలు అన్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర శాసనసభ 2023 ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లాలోని ఎనిమిది సెగ్మెంట్ల నుండి పోటి చేసిన అభ్యర్థులందరూ ఎన్నికల సందర్భం గా చేసిన ఖర్చు మొత్తాలను సరి చూసుకుని, అవసరమైన వివరాలను నిర్ణీత గడువులోపు సమర్పించాలని జిల్లా వ్యయ పరిశీలకులు సూచించారు. ఎన్నికలలో పోటి చేసిన అభ్యర్థులు చేసిన ఖర్చుల వివరాలను సరిపోల్చుకునేందుకు వీలుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)లోని సమావేశ మందిరంలో శుక్రవారం రికన్సీలేషన్ నిర్వహించారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు వినోద్ కుమార్ అహిర్వార్, ప్రియ రంజాన్ శ్రీవాస్తవ, శంకర్ గుప్తాలు విచ్చేసి అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల వివరాలను, వ్యత్యాసాల పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ... ఎన్నికల్లో పోటి చేసిన ప్రతి అభ్యర్థి ఎన్నికల ఖర్చుకు సంబంధించి రోజువారి ఖాతా రిజిస్టర్, నగదు, ఒరిజినల్, బ్యాంకు రిజిస్టర్, స్టేట్‌మెంట్, షెడ్యూల్డ్ 1 నుండి 11 వరకు గల ఎన్నికల ఖర్చుల వివరాలను సరి చూసుకుని సరైన క్రమ సంఖ్యతో కూడిన అన్ని బిల్లులు, వోచర్లు, ఒరిజినల్ అఫిడవిట్, స్వీయ ధృవీకరణతో కూడిన బ్యాంకు స్టేట్‌మెంట్ తదితర వాటిని ఎన్నికల ఫలితాలు ప్రకటించబడిన 30 రోజులలోపు సమర్పించాల్సి ఉంటుందన్నారు. గడువు ముగియనున్న నేపథ్యంలో రికన్సీలేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బ్యానర్స్, పోస్టర్స్, దినపత్రికలు, టీవి ఛానల్‌లో ఇచ్చిన యాడ్స్ వివరాలు, వాటికైనా ఖర్చుల వివరాలు కూడా తెలియజేయాలని సూచించారు. అభ్యర్థులు వారి ఏజెంట్లకు సరైన రీతిలో ఖర్చుల వివరాలను సమర్పించాలని ఏఈఓలు మార్గనిర్ధేశం చేస్తున్నారని అన్నారు. ఎన్నికల ఖర్చులకు సంబంధిం చిన వివరాలను సకాలంలో నిర్ణీత పద్ధతిలో సమర్పిం చని పక్షంలో అలాంటి వారికి నోటిసులు జారీ చేస్తామ ని, నిర్ణీత కాల వ్యవధిలోపు స్పందించని వారిపై ఆర్‌పి చట్టం 1951లోని సెక్షన్ 10ఎ ప్రకారం అనర్హత విధిం చాలని సకాలంలో నిర్ణీత పద్ధతిలో పంపడం జరుగు తుందని స్పష్టం చేశారు. ఈసి ద్వారా అనర్హులుగా ప్రకటించబడిన వారు మూడేళ్ల వరకు ఎన్నికల్లో పోటి చేయడానికి అవకాశం కోల్పోతారని అన్నారు. ఈ సమా వేశంలో జిల్లా ఎన్నికల వ్యయ కమిటి నోడల్ అధికారి వెంకటేరెడ్డి, ధాత్రిదేవి, ఆయా నియోజకవర్గాల నుండి పోటిచేసిన అభ్యర్థుల ఏజెంట్లు, ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వ్యయ పరిశీలకులు

ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ రాహుల్‌శర్మ

ప్రజాపాలన కార్యక్రమాన్ని సందర్శించి పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ

వికారాబాద్, డిసెంబర్ 29, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ ప్రజలకు పిలుపునిచ్చారు. వికారాబాద్ మండలం పెండ్లిమడుగు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ, జనవరి 6వ తేదీ వరకు అర్హులందరూ గ్రామసభలలో పాల్గొని దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దరఖాస్తులను స్వీకరిస్తూ, దరఖాస్తులను నింపేందుకు అవసరమైన సలహాలు సూచనలు అందించాలని అధికారులకు ఆదేశించారు. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని శివారెడ్డిపేటలో నిర్వహించిన వార్డు సభలో ఆయన పాల్గొని దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో సుభాషిణి, ఎంపీడీవో సత్తయ్య, ఎంపీపీ చంద్రకళ, వికారాబాద్ మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలను అందించడమే లక్ష్యం

ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

పరిగి, డిసెంబర్ 29ప్రభాతవార్త పాలనను ప్రజలకు మరింత చేరవ చేయడంతోపాటు ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిందని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పరిగి మండలం మాదారంలో ప్రజాపాలన గ్రామ సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమం ప్రవేశపెట్టి అభయహస్తా గ్యారంటీల అమలుకు శ్రీకా రం చుట్టిందన్నారు. జనవరి 6వ తేదీవరకు ప్రతి గ్రామ పంచాయతీ మున్సిపాలిటీలలోని ప్రతి వార్డులలో సదస్సులు నిర్వహించి ప్రజలనుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన లబ్దిదారులకు సంక్షేమపథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని పంచాయతీలు మున్సిపల్ వార్డులలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి అర్హులైన లబ్దిదారులనుంచి దరఖాస్తులను స్వీక రించడం జరుగుతుందన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో కుటుంబం నుంచి ఒకరు వచ్చి దరఖాస్తు చేస్తే సరి పోతుందని అన్ని పథకాలకు ఒక దరఖాస్తు చేసుకో వాలన్నారు. అనంతర పరిగి ఎమ్మెల్యే రామ్మోహ న్‌రెడ్డితో కలిసి దరఖాస్తులను కలెక్టర్ సేకరించారు. ఈ కార్యక్రమంలో అరవింద్‌రావు, వైస్ ఎంపిపి సత్యనారా యణ, సర్పంచ్ రాములు, జడ్పీటీసీ హరిప్రియ, పరిగి నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ తరుణ్‌కుమార్, మండల స్పెషల్ ఆఫీసర్ బాబు మోజెస్, ఎంపిడీవో శేషగిరి శర్మ, ఎంపిటి ధ్యయానంద్ పాల్గొన్నారు.

మానసిక వికాసానికి క్రీడలు అవసరం

ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

తాండూరు, డిసెంబరు 29, ప్రభాతవార్త: విద్యార్థుల్లో శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో అవసరమని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. విద్యార్థులలో దాగిఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు పాఠశాలలో ఇంలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని క్రిష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్‌లో వార్షిక స్పోర్ట్స్ మీట్ పోటీలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాఠశాలల్లో విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులలో దాగిఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు కేవీసీఎస్ పాఠశాలలో క్రీడా పోటీలను ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. తల్లిదండ్రులు క్రీడా ఆకరులను ప్రోత్సహించాలని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. తాండూరు ప్రాంతంలో విద్యారంగంతో పాటు క్రీడా పోటీలకు తనవంతు తోడ్పాటు అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. మరోవైపు స్పోర్ట్స్ మీట్ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అదేవిదంగా విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా పాఠశాల తరుపు క్రీడా పోటీలు నిర్వహించి నూతనుత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ రావూఫ్, మసూద్, పాఠశాల కరస్పాండెంట్ మల్లెపల్లి వెంకటేశం, ప్రిన్సిపాల్ ప్రశాంత్, డైరెక్టర్ సతీష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపాలను ప్రారంభించి దరఖాస్తులను స్వీకరించిన మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి

శామీర్‌పేట, డిసెంబరు 29, ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి సూచించారు. శుక్రవారం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజల నుంచి ధరఖాస్తుల స్వీకరించి పరిశీలించారు. జగ్గంగూడ గ్రామ పంచాయతీ వద్ద ప్రజలు ఇబ్బందులు పడకుండ ఉండటానికి ధరఖాస్తుల స్వీకరణకు కౌంటర్లు ఏర్పాటు చేశారు. ప్రజలు ధరఖాస్తులతో విచ్చేసి పూర్తి చేసిన వాటిని సమర్పించి రశీదులు పొందటం జరిగింది. ఈ సందర్భంగ జిల్లా పరిషత్ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పర్చటానికి 6గ్యారంటీ పథకాలను అందించటానికి ప్రజాపాలన కార్యక్రమంలో ధరఖాస్తులు స్వీకరించటం జరుగుతుందని, పేదలు అందరు లబ్ది పొందటానికి ధరఖాస్తులు సమర్పించాలని సూచించారు. గ్రామపంచాయతీల వద్ద ఉచితంగ ధరఖాస్తు పత్రాలను పొంది పూరించి వాటిని అధికారులకు సమర్పించాలని ఆయన సూచించారు. దీనిలో మూడు చింతలపల్లి ఎంపిపి వి.హరికమురళీగౌడ్, జగ్గంగూడ సర్పంచు సిహెచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, వైస్ఎంపిపి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ మాజీ ఎంపిటిసి ఇర్రి రవీం దర్‌రెడ్డి, వార్డుసభ్యులు టి.అనిల్‌రెడ్డి, జహంగీర్, మరి కొందరు, కీసరగుట్ట ట్రస్టు బోర్డుసభ్యులు ఎం.నాగరాజు, పలువురు ప్రజాప్రతినిధులు, మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, శామీర్‌పేట మండలంలోని బాబ గూడ, మురహరిపల్లి, మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడ, నాగిశెట్టిపల్లి గ్రామాల్లో, తూంకుంట మున్సిపాల్టీలోనూ ప్రజాపాలన కార్యక్రమం జరిగింది. ఆయా గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించటం జరిగింది. ఎంపిడిఓలు జి.వాణి, వత్సలదేవి, తహసీల్దార్లు సత్యనారాయణ, వాణిరెడ్డి, ఎంపిఓలు మంగతాయారు, సునిత, ఎఓలు రమేశ్, క్రిష్ణవేణి, పలువురు అధికారులు, సిబ్బంది, సర్పంచులు మేడి లతరవి, ధార భాస్కర్, విష్ణువర్ధన్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డిలు, ఎంపిటిసిలు జి.హన్మంత్‌రెడ్డి, ఎస్.ఇందిర, అశోక్‌రెడ్డి, గ్రామాల ఉపసర్పంచులు, వార్డుసభ్యులు, పలువురు కాంగ్రెస్ నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు చర్యలు

మేడ్చల్, డిసెంబర్ 29. ప్రభాతవార్త : అర్హులైన లబ్ధిదారులకే ప్రభుత్వ పథకాలను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీలోని 7వ, 23వ వార్డుల్లో, మండలంలోని గౌడవెల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలను కలెక్టర్ పరిశీలించారు. ఈ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఆరు గ్యారంటీల కోసం మున్సిపాలిటీలు, గ్రామాల వారిగ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజలు ధరఖాస్తు ఫారాలను గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభల్లో సంబందిత అధికారులకు అందజేయాలని తెలిపారు. ధరఖాస్తు దారులు నిజమైన సమాచారాన్ని ధరఖాస్తు ఫరాల్లో పొందుపరుచాలని, తద్వారా అర్హులైన వారికి లబ్ది చేకూరుతుందని సూచించారు. జనవరి 6వ తేదీ వరకు నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమంలో మహాలక్ష్మీ, రైతు బరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబందించి దరఖాస్తును స్వీకరించిడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సభల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు చూడాలని, ఎక్కువ మంది ఉంటే వెంటనే మరో కౌంటర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అందుకు స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. అందిస్తున్న ధరఖాస్తు ఫారాల్లో పొందుపర్చిన విషయాలను క్షుణ్ణంగా సిబ్బంది పరిశీలించాలని, ధరఖాస్తు ఫారానికి ఆధార్ కార్డు, రేషన్ కార్డు పత్రాలను జతచేస్తున్నారో లేదో పరిచూసుకోవాలని తెలిపారు. అనంతరం ప్రజలతో మాట్లాడి ధరఖాస్తు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు అ

కుల గణనను నిర్వహిస్తామని రాహుల్‌గాంధీ ప్రకటించడం పట్ల హర్షం

కుల గణన చేపట్టే పార్టీలకే ఓబిసిల మద్దతు

అఖిల భారత ఓబిసి హక్కుల పరిరక్షణ వేదిక

సైఫాబాద్, డిసెంబరు 29 ప్రభాతవార్త: 2024లో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో అధికారంలోకి వస్తే దేశంలో కుల గణనను నిర్వహించాలన్న నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ పునరుద్ఘాటించడంపై అఖిల భారత ఓబిసి హక్కుల పరిరక్షణ వేదిక అధ్యక్షుడు ఆళ్ళ రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. జనాభా గణనలో కుల గణన నిర్వహిస్తేనే ఓబిసిలకు నిజమైన సామాజిక న్యాయం లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం నాడిక్కడ వేదిక జాతీయ కార్యాయలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ ఓబిసిలు అన్ని రంగాలలో నష్టపోతున్నారని తెలిసి కూడా కుల గణన కోసం పెరుగుతున్న డిమాండ్‌పై బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తున్నదో అర్థం కావడం లేదన్నారు. గతంలో ఓబిసి కుల గణన చేస్తామని హామీ ఇచ్చిన మోసం చేసిన బిజెపికి వచ్చే ఎన్నికల్లో ఓబిసి ప్రజల అగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. బ్రిటిష్ కాలం 1931లో చివరి ఓబిసి జనాభ గణన నిర్వహించడం జరిగిందని అందులో వారి జనాభా 52 శాతం ఉన్నట్లుగా గుర్తించబడిందని, యుపిఎ ప్రభుత్వం 2011లో సామాజిక, ఆర్థిక కుల గణన నిర్వహించినప్పటికి ఆది తప్పులతో కూడిన డేటాగా తెల్చి బిజెపి ప్రభుత్వం బహిరంగపరచలేదని రామకృష్ణ ఆరోపించారు. ఓబిసిలకు 27 శాతం రిజర్వేషన్‌లు కల్పించే విధానం 1931 జనాభా లెక్కల డేటా ఆధారంగా 1990 నుంచి నేటికి ఆదే విధంగా కొనసాగుతుందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు గడిచినప్పటికి దేశంలో కులగణన జరగకపోవడం వల్ల ఓబిసిలు తీవ్రంగా నష్టపోతున్నారని, తక్షణమే కుల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వానికి తగు ఆదేశాలు ఇవ్వాలని 2021లో తాను సుప్రీంకోర్టులో ఫిటిషన్ దాఖలు చేయడం జరిగిందని దీనిపైన వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని కొరగా దేశంలో కుల గణన కుదరదని, అసాధ్యమని కేంద్రం ప్రకటించడం దారుణమన్నారు.

అర్హులందరికి అభయహస్తం పతకాలు అందజేస్తాం

బండ్లగూడ కార్పోరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్

నార్సింగి, డిసెంబర్ 29 ప్రభాతవార్త : అర్హులందరికి అభయ హస్తం పతకాలు అందేలా చూస్తామని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం కార్పోరేషన్‌లోని పలు వార్డులలో జరిగిన సమావేశాల్లో కమీషనర్ శరత్‌చంద్ర, డిప్యూటీ మేయర్ పి.రాజేందర్‌రెడ్డితో కలిసి మేయర్ పాల్గొన్నారు. ప్రజలకు దరఖాస్తు ఫారాలు పంపిణీ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి సందేశంను చదివి వినిపించారు. దరఖాస్తు ఫారంను ఎలా పూరించాలో ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం మహేందర్‌గౌడ్ మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరూ ఈ అభయహస్తం పతకాలకు అర్హులని, అందరూ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మమాలక్ష్మీ పతకం కింద ప్రతినెల రూ.2,500 ఆర్థిక సహాయం, రూ.500కే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా కింద ఏటా ఎకరానికి రూ.15వేలు, వ్యవసాయ కూలీలైతే రూ.12.వేలు, ఇందిరమ్మ ఇళ్ల పతకం కింద ఇంటి నిర్మాణంకు ఆర్థిక సహాయం, గృహజ్యోతి పతకం కింద 200.యూనిట్ల వరకు ఉచిత కరెంటు సరఫరా, చేయూత పతకం కింద 4.వేల పించన్ ఇవ్వడం జరుగుతుందని వివరించారు. దరఖాస్తు దారులు తప్పకుండా ఆధార్ కార్డులు, తెల్ల రేషన్ కార్డుల జిరాక్స్‌లను జత పర్చాలని, కరెంటు మీటర్ నెంబర్, గ్యాస్ కనెక్షన్ నెంబర్, భూమి సర్వే నెంబర్, సాగు చేస్తున్న ఎకరాలెన్నీ వంటి పూర్తి వివరాలను దరఖాస్తు ఫారంలో రాయాలని తెలిపారు.ఎవరూ ఆందోళన పడాల్సిన పని లేదని, జనవరి 6.వ,తేదీ వరకు దరఖాస్తు చేసుకునే వీలుందని, అర్హులంతా ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు శ్రీనాథ్ రెడ్డి, పుష్పమ్మ, క్యాతం పద్మావతి పాపయ్యయాదవ్, భూపాల్‌గౌడ్, ఆర్‌డిఎంఎ శ్రీనివాస్‌రెడ్డి, ఏడీ కె.శ్రీనివాస్, ఎస్ఇ శివానంద్, డిఇఇ యాదయ్య, మేనేజర్ వేణుగోపాల్‌రెడ్డి, ఏఇఇ. రాజ్‌కుమార్, టిఎంసి శ్రీలత పాల్గొన్నారు. అలాగే హైదర్గాకోట్ గ్రామ పంచాయతీ వద్ద జరిగిన కార్యక్రమంలో కార్పోరేటర్ రవీందర్‌రెడ్డి(బాబు), వెంకటప్ప, శారద, స్వాతిరెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పజా పాలన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్

న్యాయ వ్యవస్థలో ఎస్సీ, ఎస్టీ, బిసిలకు న్యాయం జరిగేలా చూడాలి

ప్రభుత్వానికి ఫోరం ఫర్ ఎస్సీ,ఎస్టీ, బిసి అడ్వకేట్స్ విజ్ఞప్తి

సమావేశంలో మాట్లాడుతున్న నారాయణ, గాలివినోద్‌కుమార్, భీమారావు

హైదరాబాద్, డిసెంబరు 29,ప్రభాతవార్త: న్యాయాన్ని కాపాడాల్సిన న్యాయవ్యవస్థలో 93శాతానికి పైగా ఉన్న ఎస్సీ,ఎస్టీ,బిసిలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయా వర్గాలకు న్యాయం జరిగేలా చూడాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఫోరం ఫర్ ఎస్సీ,ఎస్టీ, బిసి అడ్వకేట్ ఆఫ్ తెలంగాణ విజ్ఞప్తి చేసింది. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ న్యాయమూర్తి, ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు నిమ్మ నారాయణ, ఫోరం ప్రతినిధులు గాలివినోద్‌కుమార్, భీమరావులు మాట్లాడారు. 75సంవత్సరాల్లో నేటి వరకు ఒక్కరు కూడా అడ్వకేట్ జనరల్, అడిషనల్ అడ్వికేట్ జనరల్ పదవులు ఎస్సీ,ఎస్టీలకు దక్కలేదన్నారు. గత ప్రభుత్వం నామమాత్రంగా బిసివర్గానికి చెందిన వ్యక్తినిఅడ్వకేట్ జనరల్‌గా నియమించిందన్నారు. ఇటు న్యాయమూర్తుల నియామకాల్లో ఎస్సీ,ఎస్టీ బిసిలు వివక్షకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వ ప్లీడర్లు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, స్టాండింగ్ కౌన్సిల్ నియామకాల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్వాంతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఏసామాజిక వర్గం ముఖ్యమంత్రి ఉంటే ఆవర్గానికి చెందిన వ్యక్తులకే న్యాయ వ్యవస్థలో అవకాశాలు ఇస్తుండటం వివక్ష ఏస్థాయిలో జరుగుతుందో స్పష్టమవుతుందన్నారు. ప్రజాపాలన అందిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సైతం హైకోర్టు న్యాయమూర్తుల నియామకాలకు పంపిన జాబితాలో బలహీనవర్గాలకు చెందిన వారి పేర్లు లేకపోవడం విస్మయాన్ని కలిగించిందన్నారు. ఎస్సీ,ఎస్టీవర్గాలకు చెందినవారి పేర్లతో కూడిన జాబితాను పంపే వరకు నియామక ప్రక్రియ నిలుపుదల చేయాలని ప్రధాన న్యాయమూర్తికి విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో అడ్వకేట్లు భూమ గంగాధర్‌గౌడ్, బైరి రాకేష్‌కుమార్, లక్ష్మీనారాయణ, కమలాకర్, దున్న అంబేడ్కర్, అన్నపూర్ణ, సుమిత్ర, సల్మా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు

కూల్చివేస్తున్న మళ్లీ మళ్లీ నిర్మాణాలు

అక్రమ నిర్మాణాలు జరిపితే చర్యలు తప్పవు : ఎసిపి

బేగంపేట్, డిసెంబర్ 29 ప్రభాతవార్త: బేగంపేట్ మాతాజీనగర్ బాలానగర్ మండలం సర్వే నెంబర్ 194బై8బై1లో అక్రమ నిర్మాణల పరంపర కొనసాగుతోంది. ఈ ప్రభుత్వ స్థలంలో ఓ బడా కంపెనీకి చెందిన నిర్మాణాలు చేపడితే అక్రమ లేఅవుట్‌గా పేర్కొంటు అప్పటి జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి హాయంలో అధికారులు కూల్చివేశారు. ఇలాంటి కూల్చివేతలు తరచుగా జరుగుతూనే ఉన్నాయి. అధికారులు కూల్చడం, వారు నిర్మించడం పరిపాటిగా మారింది. కొన్నిసార్లు అక్రమ నిర్మాణాల వెనుక అధికారుల అండదండలు ఉన్నట్లుగా విమర్శలు కూడా ఉన్నాయి. ఇది ప్రభుత్వ స్థలమని పలుమార్లు కూల్చివేతలు జరిపినా తాజాగా ఇక్కడ ప్రస్తుతం జరుగుతున్న అక్రమ నిర్మాణాలకు అధికారులే సహకరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. బేగంపేట్ మాతాజీనగర్‌ను ఆనుకొని ఉన్న బాలానగర్ మండలం సర్వే నెంబర్ 194బై8బై1లో 12 ఎకరాల 20 గుంటల ప్రభుత్వ స్థలం ఉంది. 2015లో ఈ స్థలంలో ఓ పెద్దకంపెనీ నిర్మాణాలు జరుపగా ఇది ప్రభుత్వ స్థలమపి అప్పట్లో కూల్చివేతలు జరిపారు. మళ్లి 2017లొ నిర్మాణాలు చేపట్టగా అప్పటి బేగంపేట డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కూల్చివేతలు జరిపారు. అయినప్పటికి ఆక్రమణదారులు 2019, 2021లో కూడా నిర్మాణాలు జరిపారు. వాటిని కూడా అధికారులు కూల్చివేశారు.

గ్రీన్‌జోన్‌లో అక్రమ నిర్మాణాలు.. నాలాలు, చెరువుల చెట్టు ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదంటు ఆ ప్రాంతాన్ని గ్రీన్‌జోన్‌గా అధికారులు ప్రకటించారు. ఆక్రమణదారులు అవేమి లెక్కచేయకుండా అక్రమ నిర్మాణాలను జరుపుతూనే ఉన్నారు. డిసెంబర్ మొదటి వారంలో జరిగిన ఎన్నికల ప్రక్రియ నేపథ్యంలో గత రెండు, మూడు నెలలుగా అధికారులు బిజీబిజీగా ఉన్నారు. అదనుగా భావించిన ఆక్రమణదారులు అక్రమ నిర్మాణాలను జరుపుతున్నారు. దీనికి టౌన్‌ప్లానింగ్ సిబ్బంది సహకరిస్తున్నట్లుగా సమాచారం. ఈసారి మరింత ముందుకు వెళ్లిన అక్రమణదారులకు అధికారులు కూడా పూర్తిస్థాయిలో సహకరిస్తూ ఏకంగా నిర్మాణాలకు ఇంటి నెంబర్‌లు కూడా జారీ చేస్తున్నారని తెలుస్తోంది. దీనిపై ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్, మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్, విజిలెన్స్, పోలీసు అధికారులకు కూడా ఫిర్యాదు అందాయి. ఇక్కడి వ్యవహారంలో కోర్టు ఆదేశాల మేరకు బేగంపేట పోలీస్‌స్టేషన్‌లో అక్రమణదారులపై కేసులు కూడా నమోదు అయ్యాయి.

చర్యలు తీసుకుంటాము: బేగంపేట టౌన్‌ప్లానింగ్ ఏసీపీ క్రిస్టోఫర్

ఈ సర్వే నెంబర్‌లో చాలాసార్లు అక్రమ నిర్మాణాలు జరుపగా కూల్చివేతలు జరిపాము. మళ్ళి నిర్మాణాలు జరిపితే పరిశీలించి చర్యలు తీసుకుంటాము.

సనాతన ధర్మం కోసం పాటు పడాలి

అఫ్జల్‌గంజ్, డిసెంబర్ 29ప్రభాతవార్త: ఆంగ్లనామా సంవత్సరం హిందువులకు కొత్త సంవత్సరం కాదని,ఆంగ్లనామ సంవత్సరంలో హిందువులు సనాతన ధర్మం కోసం పాటు పడాలని తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త అన్నారు.భజరంగ్ సేనా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024 సంవత్స రాన్ని పురస్కరించుకుని జనవరి 1 అర్ధరాత్రి సమయంలో హిందువులు దేవాలయాలల్లో హిందువులు పూజలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సేనా ప్రతినిధులు మనోజ్, సునీల్‌అగర్వాల్,భాజల్‌కుష్వా,అభినవ్‌తివారి,వీరేందర్‌ఆవాస్తి,శైలజ, సౌరబ్‌తివారి, ఎస్.కె.శర్మ, ప్రవీన్‌యాదవ్, రామేశ్వర్‌మిశ్రా,నరేష్ పాల్గొన్నారు.

జూబ్లిహిల్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితుడు వంశీచందర్‌రెడ్డి

తెలంగాణ ఉద్యమ వైతాళికులను మరువటం బాధాకరం

పలువురు ప్రముఖులు

చిక్కడపల్లి, డిసెంబరు 29 ప్రభాతవార్త: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి తొలి నాళ్లలో స్ఫూర్తి రగిలించిన ఝాబ్నవీస్ వెంకటరామ నరసింహారావు వంటి వారిని మరువటం బాధాకరమని ప్రముఖ వక్తలు పేర్కొన్నారు. దశాబ్దిపూర్వ మహనీయుల యాదిలో కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ నిర్వహణలో షాబ్నవీస్ వెంకటరామనరసింహారావు సంస్మరణ సభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ బెవరేజెస్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ దేవీప్రసాద్ మాట్లాడుతూ సమసమాజ నిర్మాణానికి తెలంగాణ ప్రాంత సాంస్కృతిక వికాసానికి దోహదపడిన వెంకటరామనరసింహారావు తదుపరి కాలంలో ప్రాధాన్యత ఇవ్వకపోవటానికి కారణం కులపరమైన వివక్షకావచ్చన్నారు. అధికార భాషా సంఘం పూర్వ చైర్మన్ మంత్రి శ్రీదేవి మాట్లాడుతూ వెంకటరామనరసింహారావు తెలంగాణలోతొలి తెలుగు పత్రిక 'నీలగిరి'ని ఆరంభించారని, ఆయన కోడలు ఇందిరారావు తమ మామ గారి సాహిత్య, సామాజిక సేవను వివరిస్తూ షాబ్నవీస్ అంటే రాత్రి వెలరాసే పత్రిక 'నీలగిరి' అని వెంకటరామనరసింహారావు రాత్రి వేళల్లో 'నీలగిరి'పత్రికకు కావాల్సిన అంశాలు వీధుల్లో తిరుగుతూ సమాచారం సేకరించి రాసేవాని, అందుకే ఆయన ఇంటిపేరు షాబ్నవీస్‌గా మారిందన్నారు. సాహితీవేత్త బి.జయరాములు, హైకోర్టు న్యాయవాది, ప్రముఖ గాయనీ తోటశ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సుబ్రమణ్య స్వామి దేవాలయంకు రూ.4.74 లక్షలు ఆదాయం : ఈఓ అరుణ

మారేడ్‌పల్లి సుబ్రమణ్య స్వామి దేవాలయం హుండీ లెక్కిస్తున్న సిబ్బంది

కంటోన్మెంట్, డిసెంబర్ 29 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం వెస్ట్ మారేడ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సుబ్రమణ్య స్వామి దేవాలయం హుండీ లెక్కింపు రూ. 4.74 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఆలయ చైర్మన్ సి.సంతోష్ యాదవ్, ఆలయ ఈఓ అరుణ కుమారిలు తెలిపారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో హుండీ లెక్కింపు జరిగింది. నాలుగు నెలల వ్యవధిలో రూ. 4లక్షల 74 వేల అదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ అరుణ కుమారి, దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ఆండాలులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు చొల్లేటి రమేశ్, జె.భాస్కర్, ఆలయ మాజీ చైర్మన్ రేపాల వెంకటేశ్వర్లు, భక్తులు పాల్గొన్నారు.

అభయ హస్తం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : కొత్త సంజీవరెడ్డి

కంటోన్మెంట్, డిసెంబర్ 29 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన అభయ హస్తం పథకాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసి చైర్మన్ కొత్త సంజీవరెడ్డి తెలిపారు. శుక్రవారం కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన ప్రజా పాలన కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు గజ్వెల్ భరత్, ఆయూబ్‌ఖాన్, బిఆర్ఎస్ సీనియర్ నేత రేపాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలు అభయ హస్తం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : కొంతం దీపిక

మోండా డివిజన్‌లో ప్రజా పాలన కేంద్రాలను సందర్శించిన కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు

కంటోన్మెంట్,డిసెంబర్ 29 ప్రభాతవార్త: పేద ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయ హస్తం పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. శుక్రవారం మోండా డివిజన్‌లోని మారేడ్‌పల్లి మల్టీపర్‌పస్ ఫంక్షన్ హాల్, రెజిమెంటల్ బజార్‌లోని వార్డు కార్యాలయం, టకార బస్తీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాలను అమె సందర్శించి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు రవిందర్, శకుంతల, బిజెపి నాయకులు కొంతం నరేశ్, వీరవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య నుంచి అక్షింతలు



శ్రీహనుమాన్ దేవాలయంకు అయోధ్య నుంచి అక్షింతలు తీసుకువచ్చిన శ్రీనివాస్‌ముదిరాజ్

హైదరాబాద్, డిసెంబరు 29 ప్రభాతవార్త: 1990-92వ సంవత్సరంలో కరసేవకునిగా పాల్గొన్న రామభక్తుడు, బిజెపి సీనియర్ నాయకుడు చింతల శ్రీనివాస్‌ముదిరాజ్ శుక్రవారం జైస్వాల్‌గార్డెన్‌లోని శ్రీహనుమాన్ దేవాలయంకు అయోధ్య శ్రీరాముని అక్షింతల కలశమును తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్‌ముదిరాజ్ మాట్లాడుతూ శ్రీరాముడు జన్మించిన అయోధ్యలో ఆలయ నిర్మాణం హిందూవుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. అయోధ్య రామమందిరం నుంచి వచ్చిన పూజితా అక్షంతలను జనవరి 1వ తేదీ నుంచి జైస్వాల్ గార్డెన్‌లోని ప్రతి ఇంటికి పంపిణి చేస్తామన్నారు. జనవరి 22న అయోధ్యలో రామమందిరంలో జరిగే ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ప్రతి ఇంట దీపావళి పండగను జరుపుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పూజారి నారాయణ పాటక్, గోల్నాక డివిజన్ బిజెపి కన్వీనర్ మూల రవీందర్‌గౌడ్, సెంట్రల్ జిల్లా యువజన మోర్చా కార్యదర్శి ఎస్.శ్రీధర్‌గౌడ్, చంద్రశేఖర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులపై కాంట్రాక్ట్‌ర్ల శ్రమ దోపిడీ అరికట్టాలి

ఎఐటియుసి డిమాండ్

సైఫాబాద్, డిసెంబరు 29 ప్రభాతవార్త: ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న కార్మికులపై కాంట్రాక్టర్ల శ్రమ దోపిడీని అరికట్టాలని ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి.యూసఫ్, ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మా డిమాండ్ చేశారు. ఆసుపత్రులలో శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటి కార్మికులకు కనీస వేతనాలు చెల్లించకుండా అధికారులు, కాంట్రాక్టర్లు చేస్తున్న దోపిడీని అరికట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగిన తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్‌రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశంలో వారు మాట్లాడారు. గత ప్రభుత్వం జివొ నెంబరు 21ని తీసుకువచ్చి అమలు చేయకుండా తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందని, కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి కార్మికులకు న్యాయం చేయాలని, జివొ నెంబరు 60 ప్రకారం కార్మికులకు 13,600 రావాల్సి ఉండగా కేవలం 11000 మాత్రమే చెల్లించి కార్మికులను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. కాంట్రాక్లర్లు కార్మికుల ఖాతాల్లో ఇఎస్ఐ, పిఎఫ్ డబ్బులు చెల్లించకుండా అన్యాయం చేస్తున్నారని, కార్మిక చట్టం ప్రకారం పండుగ సెలవులు, జాతీయన, ఆర్జిత సెలవులు కూడా అమలు కావడం లేదన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు న్యాయం చేయాలని, లేని పక్షంలో ఇందిరాపార్కు వద్ద ధర్నా చేపడతామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు ఎం.లక్ష్మీబాయి, హసీనాబేగం, ఓమయ్య, కిష్టమ్మ, సుధాకర్, సురేష్, వినోద్‌కుమార్, వెంకట్‌రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

బాలల సమగ్రాభివృద్ధి కోసం అశ్రిత రెయిన్బో హోం కృషి

డైరెక్టర్ నాగరాజు

కార్యక్రమంలో పాల్గొన్న డైరెక్టర్ నాగరాజ, కో ఆర్డినేటర్ వి.పర్వతాలు

చార్మినార్, డిసెంబరు 29 ప్రభాతవార్త : నిరు పేదల బాలల సమగ్ర అభివృద్ధి కోసం అశ్రిత రెయిన్బో హోమ్ అన్ని విధాల కృషి చేస్తున్నదని అశ్రిత రెయిన్బో హోమ్ డైరెక్టర్ నాగరాజ అన్నారు. పాతబస్తీ దూద్‌బౌలిలోని అశ్రిత హోమ్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో జట్టుకు శిక్షణ ఇచ్చారు.క్రాంతి కిరణ్,ఆహారోన్, సమద్,పర్వతాలు,ప్రైమరీ హెచ్ఎం అసియా సుల్తానా హాజరయ్యారు.ఈ సందర్భంగా డైరెక్టర్ నాగరాజ మాట్లాడుతూ రెయిన్బో హోమ్ కొత్త సంవత్సరానికి సంబంధించిన ప్రణాళిక పుస్తకాన్ని ఆవిష్కరించారు.అనంతరం డైరెక్టర్ నాగరాజ మాట్లాడుతూ అశ్రిత రెయన్బో హోమ్ ద్వారా పేద పిల్లల సమగ్ర అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను నిర్వహించటం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అనిత,మమత,అబిద,నాగమణి,శిరిషా,కైలాష్ ప్రత్యర్థి చిల్డ్రన్ ఫౌండేషన్ టీమ్,హోమ్ టీమ్,లెర్నింగ్ సెంటర్ జట్టు పాల్గొన్నారు.

'తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు'ను ఏర్పాటు చేయాలి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో చీమా శ్రీనివాస్, జస్టిస్ చంద్రకుమార్, కోలా జనార్ధన్ తదితరులు

చిక్కడపల్లి, డిసెంబరు 29 ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి వెంటనే కమిటీని ఏర్పాటు చేసిన 'తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమబోర్డు'ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందర య్య విజ్ఞానకేంద్రంలో ఫోరం అధినేత డాక్టర్ చీమా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు డిమాండ్‌లను ఆమోదించారు. సమావేశంలో విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, టిజెఎసి ఫర్ సోషల్ జస్టిస్ చైర్మన్ కోలా జనార్ధన్, జ్యోతిరెడ్డి, డాక్టర్ కృష్ణారావు, కొంతం యాదిరెడ్డి, ఓరుగంటి ఆనంద్, కరుణాకర్‌రెడ్డి, ఫోరం ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొ న్నారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారులను గుర్తించడం కోసం వెంటనే కమిటీని ఏర్పాటు చేయాలని, 250 గజాల ఇంటి స్థలాన్ని నిరుపేద ఉద్యమకారులందరికీ వర్తింపచేయాలని, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేయలని, తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించాలని, ఉద్యమంలో పాల్గొనని నేడు దుర్భరంగా జీవిస్తున్న ఉద్యమకారులకు ఫించన్ సౌకర్యం, ఉచిత బస్‌పాస్, రైల్వేపాస్, ఆరోగ్య కార్డు, రూ.10లక్షల జీవితభీమాను కల్పించాలని డిమాండ్ చేసింది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సం రోజున ఉద్యమకారులందరిని ప్రభుత్వం గౌరవించాలని, నిరుద్యోగ ఉద్యమకారులకు రూ.50 లక్షల వరకు వడ్డీలేని రుణాలు కేటాయించాలని, విదాయర్థి ఉద్యమకారులకు ఉద్యోగాలలో కోటా కేటాయించాలని, తెలంగాణ ఉద్యమనాయకుల చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చడంతో పాటు వారి విగ్రహాలను ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసింది. జర్నలిస్ట్ ఉద్యమకారులకు జర్నలిస్ట్ల కాలనీలను ఏర్పాటు చేసి గృహాలను నిర్మించాలని, బస్‌పాస్, రైల్వేపాస్, ఆరోగ్య కార్డు, రూ.10లక్షల జీవిత భీమా కల్పించాలని, తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి తెలంగాణ పునర్నిర్మాణంలో సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి ఉద్యమకారులందరు అండగా ఉంటారని డాక్టర్ చీమా శ్రీనివాస్ హామీ ఇచ్చారు.

చిక్కడపల్లి పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేసిన డీసీపీ

పోలీసుస్టేషన్‌ను సందర్శించిన సెంట్రల్ జోన్ డీసీపీ శరత్‌చంద్రపవార్

చిక్కడపల్లి, డిసెంబరు 29 ప్రభాతవార్త: సెంట్రల్ జోన్ డీసీపీ శరత్‌చంద్ర పవార్ చిక్కడపల్లి పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధునాతన వసతులతో నిర్మించిన ఈ భవనంలోకి ఇటీవల పోలీసుస్టేషన్‌ను తరలించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పోలీసుస్టేషన్‌కు సంబంధించిన వివరాలను చిక్కడపల్లి ఏసీపీ మధుమోహ

స్వాముల సన్నిధానం.. అభివృద్ధికి సోపానం

రంగాపూర్‌లో నిర్మిస్తున్న అయ్యప్పల సన్నిధాన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న అయ్యప్ప స్వాములు

నందిగామ డిసెంబరు29,ప్రభాతవార్త : నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలో ప్రశాంత వాతావరణంలో జిపి ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న అయ్యప్ప స్వాముల సన్నిదాన నిర్మాణం కోసం దాతలు,పారిశ్రామికవేత్తలు,ప్రజాప్రతినిధులు,రియల్ ఎస్టేట్ వ్యాపారులు,ఆద్యాత్మిక చింతన ఉన్న బడా నాయకులు సైతం ముందుకు వస్తున్నారు.భక్తిమార్గం ద్వారనే ముక్తి మార్గం లభిస్తుందని అచంచల భక్తి భావంతో తలపెట్టిన ఈమహా యజ్ఞానికి గ్రామస్తులు, ప్రజాప్రతినిధుల ,దాతల సహకారంతో మహాకార్యానికి గురు స్వాము లు జాకారం లక్ష్మణ్,నవపేట్ రాజశేఖర్ గౌడ్‌ల ఆధ్వర్యంలో ఆద్యాత్మిక కోవెల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.సన్నిదాన నిర్మాణం కోసం చాకలిధని గుట్ట తండా సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్, చకలిగుట్ట తండా కాంగ్రెస్ నాయకులు ఎం తులసి రామ్ చౌవాన్, యువ నాయకుడు ముడావత్ గబ్రు చౌవాన్‌లు తమవంతు సహాయం గా ఉడుత భక్తిని అందించి విరాళం అందజేశారు. సన్నిదానం నిర్మా ణం కోసం జె.శివశంకర్,టి.అరుణ్,అశోక్,తదితరులు నిత్యం విరాళాల సేకరణలో తలమునుకలై దాతలను ఆశయిస్తున్నారు.

కంకర మిషన్లు ఏర్పాటుకు అనుమతి ఇవ్వొద్దు

ఎంపిడివో వినతిపత్రం అందస్తున్న దృశ్యం

యాచారం డిసెంబరు29,ప్రభాతవార్త : గౌరెల్లిలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపిడివో విజయలక్ష్మికి మొండి గౌరెల్లి, యాచారం గ్రామాల మధ్యన గల 105, 106, 128,132,200 సర్వే నెంబర్లలో గుట్టలలో కొత్తగా కంకర మిషన్ ఏర్పాటు గురించి కొంతమంది వ్యాపారులు తహసీల్దార్ కార్యాలయం చుట్టు తిరిగుతున్నారని ఎలాంటి అనుమతులు ఇవ్వొద్దని పలువురు కోరారు.ఇదే ప్రాంతంలో మా గ్రామ ఇష్ట దేవుడు లక్ష్మీ నర్సింహా దేవాలయం నిర్మించుకుంటున్నామని అదే విధంగా గుట్ట కింద ప్రాంతంలో ఎక్కువ మంది రైతులు ఆకుకూరలు,కూరగాయలు పండించుకొని జీవనోపాధి,పొందుతున్నారని కంకర మిషన్లు ఏర్పాటు చేసేనత పూర్తిగా నాశనం అయ్యే పరిస్థితి వస్తుందన్నారు.సర్వే నెంబరు19 అసైన్డ్ మెంట్ భూమిలో కొంతమంది వ్యాపారులు ఎంత వద్దన్నా వాళ్ల ప్రయత్నం మానుకోవటం లేదని అడ్డొచ్చిని రైతల మీద గ్రామస్తులు మీద కేసులు పెడుతున్నారని దీనికి అనుమతులు రద్దు చేయాలని ఇంకొంతమంది వ్యాపారులు మొండి గౌరెల్లి రెవెన్యూ సర్వే నెంబరు19లో బొక్కల కంపెనీ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారని దానికి కూడా అపాలని ఉప సర్పంచ్ మేకల యాదగిరిరెడ్డితో కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రజాప్రతి నిధులు,గ్రామస్తులు కొలన్ బుచ్చిరెడ్డి,ఎలిమినేటి ప్రతాప్ రెడ్డి,కోలన్ మల్లారెడ్డి,తాండ్ర రవీందర్,కుంచరపు సందీప్ రెడ్డి,మరిపల్లి సోమశేఖర్,కుంచరపు ప్రవీణ్ గౌడ్,గుర్రం నర్సింహా రెడ్డి,గుర్రం రఘుమారెడ్డి,మరిపల్లి వెంకటయ్య,గుర్రం చెన్నరెడ్డి,మరిపల్లి ముత్యాలు,గుడాల వెంకటేష్, శెట్టిపల్లి శివకుమార్,శ్రీనివాస్ చారి,గోడుకొండ్ల ప్రవీణ్,రంజిత్‌రెడ్డి, కోమిటి శివ,తదితరులు పాల్గొన్నారు.

జీవో 317ను తొలగించాలి

స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

యాచారం డిసెంబరు29,ప్రభాతవార్త : జీవో నెంబ317ని తొలిగించి ఉపాధ్యాయు బాధితుల సమస్యలను పరిష్కరించాలని స్థానికత సాధన సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఉపాధ్యాయులు కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందిస్తూ జీవోపై అవగాహన ఉందని తొందరలో ఈసమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.జీవో317 స్థానికత సాధన సమితి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్,శ్రీశైలం,ఆర్థిక కార్యదర్శి చక్రపాణి,అసోసియేట్ అధ్యక్షుడు అచ్చన మల్లేష్,సంఘ బాధ్యులు మల్లికార్జున్,లింగస్వామి, వెంకటేషన, వెంకట్రేశ్వర్లు,పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ

జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 29,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గుర్రంపల్లి గ్రామంలో శుక్రవవారం పోచమ్మ బోనాల పండుగను ఘనంగ జరుపుకున్నారు. ఈ బోనాల పండుగ కార్యక్రమంలో ఎంపిపి యాదమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆమె ప్రత్యేక పూజలు చేశారు. మండల ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆమె అమ్మరిని వేడుకున్నారు. వర్షాలు సకాలంలో కురిసి రైతులు సుఖంగ ఉండాలని వేడుకున్నారు. పంటులు బాగ పండి రైతులు ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. ప్రజలందరిపై అమ్మవారి చల్లని చూపు ఉండాలని వేడుకున్నారు. అనంతరం అమ్మవారికి పట్టుచీర సమర్పించి బీయ్యం పోశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బచ్చయ్య, మాజి ఉప సర్పంచ్ గోపాల్‌రెడ్డి, అన్‌వల్లి అంజనేయులు, ధస్తగిరి. మల్లయ్య, నర్సింహులు, సురేందర్‌రెడ్డి, రాజు, రాంచంద్రయ్య, సాయిలు, శివరాములు, శివయ్య, రజినికాంత్, రాంరెడ్డి, మహెష్, హారి. శ్రీను, పాండు, గడ్డమీది కన్న తదితరులు పాల్గొన్నారు.

రైస్‌మిల్ నిర్మాణ అనుమతులు రద్దు చేయండి

ఆర్డీఓకు వినతిపత్రం అందజేత

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త: ఎలిమినేడు గ్రామ శివారులో గోదాము నిర్మిస్తున్నామని చెప్పి రైస్ మిల్లు నిర్మాణం చేపడుతున్న యాజమాన్యంపై అధికారులు చర్యలు తీసుకోవాలని కప్పపహడ్, ఎలిమినేడు రైతులు డిమాండ్ చేసారు. నిర్మాణ అనుమతులు వెంటనే రద్దు చేయాలని ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంతరెడ్డికి, స్థానిక ఎంపిపి కృపేష్, వైస్ ఎంపిపి ప్రతాప్ రెడ్డి, ఎలిమినేడు సర్పంచ్ అశోక్ వర్ధన్ రెడ్డిలకు రెండు గ్రామల ప్రజాలు వినతీ పత్రాలు సమర్పించారు. రైస్ మిల్లు నిర్మాణంతో చుట్టుపక్కల రెండు గ్రామల ప్రజలు కాలుష్యంతో ఇబ్బందులకు గురవుతారని వెంటనే రైస్‌మిల్లు పనులు నిలిపివేయాలని రైతులు కొరారు. ఫారెస్టు, చరువు పక్కన రైస్‌మిల్లుకు అనుమతులు ఎలా ఇస్తారని రైతులు అధికారులను ప్రశ్నించారు.ఆర్డిఓ వెంటనే స్పందించి వెంటనే తహసీల్దార్‌కు విచారణ చేపట్టాలని ఆధేశించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్, సిపిఎం మండల కార్యదర్శి జంగయ్య, జలంధర్ గౌడ్, నర్సింహ్మ, నాయకులు శంకరయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మునీర్ తదితరులున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

చెక్కుల పంపిణి కార్యక్రమంలో మాట్లాడుతున్న శాసనసబ్యుడు టి.రామ్‌మోహన్‌రెడ్డి

బస్వపూర్ గ్రామసభలో 'ప్రజా పాలన' దరఖాస్తులను అందజేస్తున్న సర్పంచ్ నర్సిములు, ఎంపీపీ ప్రభాకర్

గట్టేంపల్లిలో దరఖాస్తు స్వీకరిస్తున్న జానకి రెడ్డి

రెండో రోజు ప్రజాపాలన కార్యక్రమం

భారీగా దరఖాస్తుల వెల్లువ

నందిగామ డిసెంబరు29,ప్రభాతవార్త : మీ ఆశీస్సులతో మీ బిడ్డగా నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారు. మీ రుణం తీర్చుకునే టైం వచ్చింది.ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన వచ్చిదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం నందిగామ మండలంలోని చేగూరు గ్రామ పంచాయతీలో సర్పంచ్ మామిళ్ల సంతోష అధ్యక్షతన అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వచ్చే నెల6 వరకు ప్రజాపాలనలో భాగంగా గ్రామసభలలో ఆరు గ్యారంటీలు అమలుకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే చౌల పల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజలు నచ్చే, మెచ్చే విధంగా పేదల ఇంటి వద్దకే నేరుగా ప్రభుత్వ ఫలాలు వచ్చాయని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వంద రోజుల్లో ప్రతి గడపకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంపిపి ప్రియాంక,మాజీ జడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి,మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్,ఎంపిడివో బాల్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ అశోక్,మాజీ చైర్మన్ విట్టల్,మాజీ సర్పంచ్‌లు గురు రాజారావు,మన్నెమ్మ,ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, చంద్రాపాల్ రెడ్డి,దేపల్లే కుమార్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేపల్లే శంకర్య గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నేత జండాగూడం సుదర్శన్ గౌడ్,నాయకులు పసుల బుచ్చయ్య,శ్రీశైలం,మంకాల శ్రీశైలం,మల్లపూర్ యాదయ్య, సిపిఎం నాయకులు నర్సింలు,రాజశేఖర్, సాములయ్య,సాలయ్య,మల్లేష్ పాల్గొన్నారు.

బంట్వారంలో..

బంట్వారం,డిసెంబర్ 29 (ప్రభాతవార్త) : అర్హులకు సంక్షేమ పథకాలు పాదర్శకంగా అందించాలని ప్రభుత్వ గ్రామ సభలను నిర్వహించడం జరుగుతుందని ఎంపీపీ ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బస్వసపూర్, యాచారం గ్రామాల్లో 'ప్రజా పాలన' గ్రామ సభలను నిర్వహించారు. అర్హులైన లబ్దిదారులు దరఖాస్తును స్వీకరించారు. ప్రత్యేకాధికారి శ్రీని వాస్‌రావు, స్థానిక తహసీల్దార్ ప్రవీన్‌కుమార్, సుపరిం డెంట్ సుశీల్ కుమార్ షిండే, ఇతర అధికారులతో పాటు సర్పంచ్‌లు నర్సింహులు, బన్వంత్‌రెడ్డి, మండల కాం గ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీ వెంకటేశం పాల్గొన్నారు.

ఆదిభట్లలో..

ఆదిభట్ల డిసెంబరు29,ప్రభాతవార్త : ఇబ్రహీంపట్నం మండలంలోని ఆదిభట్ల మున్సిపాలిటీలో జరిగిన ఆరు గ్యారంటీ పథకాల కార్యక్రమానికి శ్రీకారం చుడుతూ గ్రామ గ్రామాన ప్రజాపాలన జరుగుతుంది.ఈ కార్యక్రమాన్ని ఆదిభట్ల మున్సిపాలిటీ సీనియర్ నాయకులు ఈసి శేఖర్ గౌడ్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ అవకాశాన్ని వినియో గించుకోవా లని సూచించారు.

జిల్లెడు చౌదరిగూడలో..

జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 29,(ప్రభాతవార్త): రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతీష్టాత్మకంగ నిర్వ హిస్తున్న ప్రజాపాలనలో అర్హులైన ప్రతి ఒక్కరు తప్పని సరిగా ధరకాస్తు చేసుకోవాలని తహసీల్దారు విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని వీరన్న పేట, గాలిగూడ, పద్మారం, ఎల్కగూడ గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు.అనంతరం దరఖాస్తులను స్వీరించారు. ఎంపిడిఓ మహెష్‌బాబు, ఎంపిఓ విజయ్ కుమార్‌పాల్, ఏపిఎం రామస్వామి, ఏపిఓ ప్ర వల్లిక, సర్పంచ్‌లు లక్ష్మిసుధ, అరుణ, పాలమురు యా దయ్య, కుబ్రాబీ పాల్గొన్నారు.

చౌడపూర్‌లో..

చౌడపూర్ డిసెంబరు 29,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఐదు గ్యారంటీ పథకాల అమలుకై అభయ హస్తం గ్యారంటీలను దరఖాస్తులు చేసుకోవాలని చౌడపూర్ మండల తహసీల్దార్ ప్రభులు తెలిపారు.శుక్రవారం మండల పరిధిలోని అడవి వెంకటాపూర్,బొర్ర హెమ్య తండా గ్రామపంచాయతీలో ప్రజాపాలన దరఖాస్తు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారి ఉపేందర్ ,తహసీల్వార్ ప్రభులు ప్రారంభించారు. ఆర్ఐ లింగప్ప,కార్యదర్శులు లక్ష్మినారాయణ ,శివకుమార్,గ్రామస్తులు పాల్గొన్నారు.

ధారూర్‌లో..

ధారూర్ డిసెంబరు29,ప్రభాతవార్త : ప్రజలకు చేరువగా పాలనను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ జిల్లా జడ్పి సీఈఓ జానకి రెడ్డి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని గట్టేపల్లి గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాని ప్రారంభించారు.ఎంపిడివో చెన్నారెడ్డి,వ్యవసాయ అధికారి ఝాన్సీ లక్ష్మీ,వేద శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాంపూర్‌లో ప్రజాపాలన ప్రారంభం

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు నేరుగా ప్రభుత్వం దృష్టికి వెళ్తుందని ఎంపిపి విజయ్ లక్ష్మీ అన్నారు.మండల పరిధిలోని రాంపూర్ తండాలో వైస్ ఎంపిపి విజయ్ నాయక్‌తో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బస్సప్ప,సర్పంచ్ పాండు,ఎంపిడివో చెన్నారెడ్డి,ఎంపిటిసి తదితరులు పాల్గొన్నారు.

కుల్కచర్లలో..

కుల్కచర్ల; డిసెంబరు29;ప్రభాతవార్త; ఆడపడుచులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పరిగి శాసనసబ్యుడు టి.రామ్‌మోహన్‌రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి అన్నారు.శుక్రవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని రైతువేదిక కార్యాలయంలో లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణి చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేదలకు ఆడపడుచులు భారం కారాదని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని కళ్యాణలక్ష్మి షాది ముబారక్ చెక్కులు అందజేస్తుందని తెలిపారు. సర్పంచ్ సౌమ్య వెంకట్‌రాం రెడ్డి,ఎంపిపి సత్యమ్మ హరిశ్చందర్,మండల పార్టి అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు,బ్లాక్‌బి అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్,ప్రదాన కార్యదర్శి గోపాల్‌నాయక్, సర్పంచ ల సంఘం మండల అధ్యక్షుడు శంకర్‌నాయక్, బండ వెల్కిచర్ల బాల్‌రెడ్డి,అంతారం సర్పంచ్ కృష్ణయ్య,యువ నాయకుడు కుమ్మరి స్వామి,సీనియర్ నాయకుడు కనకం మొగులయ్య,మాజి సర్పంచ్,జోగు వెంకటయ్య పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

రాష్ట్ర కమిటీ చైర్మన్ చీమ శ్రీనివాస్

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కమిటీ చైర్మన్ చీమ శ్రీనివాస్

చేవెళ్ల, డిసెంబర్ 29 ప్రభాతవార్త : తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని రాష్ట్ర కమిటీ చైర్మన్ చీమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఉద్యమకారుల ఫోరం తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం, సంక్షేమం కోసం రాష్ట్ర కమిటి చైర్మన్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చటానికి వెంటనే కమిటీని ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ అమరవీరులకి, ఉద్యమకారులకి 250 గజాల స్థలాన్ని ప్రకటించాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరికి వారి ఆర్థిక పరిస్థితిని బట్టి 250 గజాల ఇంటి స్థలం ఇచ్చే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వెంటనే కమిటి ఏర్పాటు చేసి ఉద్యమకారులని గుర్తించాలన్నారు. తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించాలని, ఉద్యమంలో పాల్గొని నేడు దుర్భరంగా జీవిస్తున్న ఉద్యమకారులకి పెన్షన్ సౌకర్యం, ఉచిత బస్ పాస్, ట్రైన్ పాస్, ఆరోగ్యకార్డు, 10 లక్షల జీవిత భీమాను కల్పించాలని, నిరుద్యోగ ఉద్యమకారులకి 50లక్షల వరకు వడ్డీలేని ఋణాలను కేటాయించాలన్నారు. విద్యార్థి ఉద్యమకారులకి ఉద్యోగాలలో కోటా కేటాయించాలని తెలిపారు. జర్నలిస్టు ఉద్యమకారులకి జర్నలిస్టుల కాలనీలను ఏర్పాటు చేసి గృహాలను నిర్మించాలని తదితర వాటిని కల్పించాలని కోరారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి తెలంగాణ పునర్నిర్మాణంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి ఉద్యమకారులందరు అండగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జి యాలాల మహేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కుమ్మరి రమేష్, చేవెళ్ల ఇంచార్జి ఇదులపల్లి రాములు, జిల్లా కార్యదర్శి నవీన్ కుమార్, జిల్లా మహిళా నాయకురాలు బాబాలక్ష్మి, గౌసియాబేగం, శంకర్‌పల్లి మండల అధ్యక్షులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్

మేడ్చల్, డిసెంబర్ 29. ప్రభాతవార్త ః కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామసభలో ఆయన పాల్గొని కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అన్ని విదాల సౌకర్యాలను కల్పించాలనె ఉద్దేశ్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని ఐదు గ్యారంటీలను పొందాలని ఆయన సూచించారు. ముఖ్యంగా అట్టడుగు స్థాయి వర్గాలకు ఎంతో ఉపయోగపడే ఈ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు లబ్ది పొందాలని అన్నారు. ముఖ్యంగా పేద మహిళలు మహాలక్ష్మీ పేరుతో రూ. 2500లు సద్వినియోగం చేసుకోవాలని, గృహలక్ష్మీ పేరుతో అందిస్తున్న రూ 500ల గ్యాస్‌ను పొందాలని, రైతుల తమ పంట సాగుకు ఏటా ఎకరాకు రూ 15 వేలు ఉపయోగించుకునే విదంగా ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని, అదే విదంగా ఇల్లు లేని వారికి గృహజ్యోతి పథకం ద్వారా రూ 5 లక్షలను ఇల్లు నిర్మించుకోవడానికి మంజూరి చేస్తుందని, దీనితో పాటు వృద్దులు, ఒంటరి, వితంతు, వికలాంగులు, గీత కార్మికులకు పించన్‌లాంటి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాబు యాదవ్, గ్రామసభ ప్రత్యేకాధికారి, తహసీల్దార్ శైలజ, ఎంఈవో వసంత, డీటీ దిలీప్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, నాయకులు మల్లారెడ్డి, పోచయ్య, అమరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాహుల్ యాదవ్, సత్యనారాయణ, మురళిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్

ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు

జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 29,(ప్రభాతవార్త): గ్రామంలో గల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు అన్నారు. శక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గాలిగూడ, వీరన్నపేట, పద్మారం, ఎల్కగూడ, జాకూరం, గుంజల్‌పహాడ్, మల్కపహాడ్ తదితర గ్రామాల్లో ఆయన పర్యటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు ఆరు గ్యారంటిల అమలుకు కృషి చేస్తుందని అన్నారు. ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, అంజనేయులు, సర్పంచ్ పాలమురు యాదయ్య, వెంకట్‌రాములు, మల్లేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

రిసార్ట్‌లలో అనుమతులు లేకుండా ఈవెంట్స్ నిర్వహించొద్దు : సిఐ

ధారూర్ డిసెంబరు29,ప్రభాతవార్త : నిబంధనలు ఉల్లంఘించి న్యూ ఇయర్ వేడుకలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని శుక్రశారం ఒక ప్రకటనలో సిఐ రామకృష్ణ,ఎస్ఐ సంతోష్ తెలిపారు.మండలంలో ఉన్న రిసార్ట్‌లలో అనుముతులు లేకుండా ఈవెంట్ నిర్వహించరాదన్నారు.న్యూఇయర్ రోజు మద్యం సేవించి వాహనం నడిపితే చర్యలు తప్పవని సిఐ,ఎస్సై హెచ్చరించారు.డిసెంబరు31 నుండి జనవరి 1 రాత్రి 1 గంటల వరకు మాత్రమే ఈవెంట్స్ అనుమతి ఉంటుందని తెలిపారు.న్యూ ఇయర్ వేడుకలపై మండల వ్యాప్తంగా మూడు టీమ్‌లుగా ఏర్పడి పోలీసులు నిఘా ఉంటుందని తెలిపారు.నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.ప్రతి ఈవెంట్ దగ్గర సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని అన్నారు.ఈవెంట్ దగ్గర డిజె పెట్టితే 45 డెసిబల్స్ ఉండాలన్నారు.న్యూఇయర్ వేడుకల్లో ఎక్కడైనా డ్రగ్స్ సేవించిన,సప్లై చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

సామాజిక తనిఖీ బృందానికి సహకరించండి

ధారూర్ డిసెంబరు29,ప్రభాతవార్త : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ బృందాలకు ప్రజలు సహకరించాలని ఎంపిడివో చెన్నారెడ్డి కోరారు.శుక్రవారం ఎంపిడివో కార్యాలయంలో కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ...మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించి 14వ విడత సోషల్ ఆడిట్ జరుగుతుందన్నారు.మండలంలోని 32 గ్రామపంచాయతీలు జనవరి 10వరకు మూడు విడతలుగా తనిఖీ నిర్వహిస్తారు.గ్రామాలలో సామాజిక తనిఖీ ముగిసిన తర్వాత మండల స్థాయి ప్రజావేదిక నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఎపిఓ సురేష్,ఈసి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

గురునానక్ కళాశాలలో ఘనంగా వైట్ కోట్ డే

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త: ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని గురునానక్ హోమీయోపతి కళాశాలలో ఘనంగా వైట్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురునానక్ విద్యాస్థల చైర్మెన్ గగన్‌దీప్ సింగ్ కొహ్లీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ...భవిష్యత్తులో మంచి వైద్యులుగా ఎదిగి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని చెప్పారు. ఇటీవల కాలంలో వైద్యం ఖర్చులు చాలా పెరిగాయని స్థోమత లేని వారు హోమియోపతి మందులు వాడుతున్నారని ఇది చాలా మంచి పరిణామమన్నారు. మొదటి బ్యాచ్ విద్యార్థులకు వైట్ కోట్, స్కెతస్‌స్కోప్ భహూకరించారు. ఈ కార్యక్రమంలో కాళాశాల ఎండి హెచ్ ఎస్ సైని, డాక్టర్ వి రేఖ, హోమియోపతి కళాశాల ప్రెన్సిపాల్ డాక్టర్ రేణుక, డాక్టర్ శ్రీకాంత్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

శాసనసభ స్పీకర్‌కు శుభాకాంక్షలు

బంట్వారం,డిసెంబర్ 29 (ప్రభాతవార్త) : శుక్రవారం రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుకమార్‌ను, మండల కిసాన్ సెల్ అధ్య క్షుడు శాఖం నర్సిములు నగరంలోని ఆయన నివాసంలో మర్యా దపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా మండలాన్ని అన్ని విదాల అభివృద్ది చేయాలని ఆయన కోరారు.

టిఎస్‌యుటిఎఫ్ యాచారం నూతన కమిటీ

మాట్లాడుతున్న గాలయ్య

యాచారం డిసెంబరు29,ప్రభాతవార్త : టిఎస్‌యుటిఎఫ్ యాచారం మండల శాఖ ఆధ్వర్యంలో మండల మహాసభను జడ్పిహెచ్ఎస్ యా చారం హైస్కూల్‌లో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి గాలయ్య ,జిల్లా అధ్యక్షుడు గోపాల్ నాయక్,జిల్లా కోశాధికారి డాక్టర్ జగన్నాథ్,జిల్లా కార్యదర్శి కిషన్ చౌవాన్ ,గణేష్,జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బుగ్గరాములు,జిల్లా వోటో కన్వీనర్ వెంకటేష్,టీఎస్‌యుటిఎఫ్ యాచారం మండల నూతన కమిటీలు హాజరైయ్యారు.రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యంలో నూత

పజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

ఆరు గ్యారంటీలు ఆఖరి లబ్దిదానికి అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యం

-తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

యాలాల డిసెంబరు 29,ప్రభాతవార్త : ఆరు గ్యారంటీలు ఆఖరి లబ్దిదారుని వరకు అందించడమే కాంగ్రేస్ ప్రభుత్వ లక్ష్యమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎవ్వరూ అధైర్యపడవద్దని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. శుక్రవారం యాలాల మండలంలోని దేవనూర్, విశ్వనాథ్‌పూర్, చెన్నారం, బెన్నూర్, అగ్గనూర్ తదితర గ్రామాల్లో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఎమ్మెల్యేమాట్లాతూ పేద ప్రజలను ఆదుకోవడమే కాంగ్రేస్ పార్టీ లక్ష్యమని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలని తూచ తప్పకుండా నెరవేరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకే ప్రభుత్వంమే ప్రజల వద్దకు వెళ్లి దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రజాపాలనా కార్యక్రమం నిర్వహి ంచడం జరుగు తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేయాలని మనోహర్‌రెడ్డి సూచించారు. తెల్ల రేషన్ కార్డులేకున్నా ఆధార్ కార్డు ఆదారంగాదరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క లబ్దిదారునికి న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాపాలననోడల్ అధికారులు, కార్యదర్శులు, సర్పంచులు, పార్టీ నాయకులు, ప్రజలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న గణిత శాస్త్ర ప్రదర్శన..రంగోళి పోటీ

ఘట్‌కేసర్ జడ్పీహెచ్‌ఎస్‌లో సైన్స్ ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డి

ఘట్‌కేసర్, డిసెంబర్ 29, ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో తమ నైపుణ్యతను పెంపొందించుకోవాలని జడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు కొమిరెడ్డి పాపిరెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన సైన్స్, గణితశాస్త్ర ప్రదర్శన ఆకట్టుకుంది. జన్య ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు సామాన్య, గణిత శాస్త్ర ప్రదర్శన, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు 40 నమునాలను ప్రదర్శించగా 50 ముగ్గులను ఆకర్షణీ యంగా వేశారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డి చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేశారు. విద్యార్థుల్లో పోటీతత్వం, సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి ప్రదర్శనలు, పోటీలు దోహదపడుతాయని ఆయన పేర్కొన్నారు.

ప్రజా పాలన దరఖాస్తులు అందించిన భీమ్ భరత్

మోకిలలో ప్రజా పాలనలో భాగంగా దరఖాస్తులను అందజేసిన చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి భీమ్ భరత్

శంకర్‌పల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త: శంకర్‌పల్లి మండలం మోకిల గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి భీమ్ భరత్ దరఖాస్తులను అందజేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుమిత్ర మోహన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, నాయకుడు దేవుళ్లు నాయక్, ఉదయ్ మోహన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రవీందర్‌రెడ్డి, సత్యం, శ్రీకాంత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలి..ప్రిన్సిపల్

శామీర్‌పేట, డిసెంబరు 29, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల 2024-2025లో 4వ తరగతి చదవుతున్న విద్యార్థులు 2024జనవరి 6వ తేదీలోపు ఆన్‌లైన్‌లో 100రూపాయలు చెల్లించి అర్హులైన విద్యార్థులు ధరఖాస్తు లు చేసుకోవచ్చని ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రాత్ పేర్కొన్నారు. అర్హత పరీక్ష 2024ఫిబ్రవరి 11న ఉంటుందని తెలిపారు. గురుకుల పాఠశాల సీటు సాధించిన విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సదుపాయాలు పుస్తకాలు, నోట్‌బుక్స్, బెడ్‌షీట్లు, ట్రంకు పెట్టెలు, యూనిఫామ్స్ అందించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఉచిత విద్యను అందించటం జరుగుతుందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 5వ తరగతి ప్రవేశానికి 2024ఫిబ్రవరి 11వ తేదీన ఉదయం 11గంటల నుంచి 1గంట వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని ఆమె వివరించారు.

సిమెంట్‌రోడ్డు పనులు నాణ్యతతో పూర్తి చేయాలి

ఘట్‌కేసర్, డిసెంబర్ 29, ప్రభాతవార్త: సిమెంట్‌రోడ్డు నిర్మాణ పనులు పూర్తి నాణ్యతతో చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 7వ వార్డులోని గాంధీనగర్‌లో జరుగుతున్న సిమెంట్‌రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ఆమె కమీషనర్ సాబేర్‌ఆలీతో కలిసి పరిశీలించారు. మున్సిపల్ సాధారణ నిధులు రూ.5 లక్షలతో నూతనంగా సిసి రోడ్డు వేస్తుండటంతో వారు వచ్చి రోడ్డు నాణ్యత పనులను చూసి కాంట్రాక్టర్‌కు తగిన సూచనలు చేశారు. నాణ్యత పాటించకుంటే కాంట్రాక్టర్‌పై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్ స్పష్టం చేశారు. కౌన్సిలర్లు సల్లూరి నాగజ్యోతి నర్సింగ్‌రావు, బేతాల నర్సింగ్‌రావు, నాయకులు కేఫా తదితరులు ఉన్నారు.

గాంధీనగర్‌లో సిసిరోడ్డును పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, కమీషనర్ సాబేర్‌ఆలీ

రాజకీయాల కతీతంగా పనిచేస్తా : మాజీ మంత్రి సబితారెడ్డి

కందుకూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త: కాంగ్రేస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేలా బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిదులు, కార్యకర్తలు ప్రజా గొంతుకగా నిలవాలని ప్రభుత్వ పథకాలు అర్హులైన వారందరికి అందేలా చూడాలని మాజీ మంత్రివర్యులు మహేశ్వరం శాసనసభ్యులు పి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బిఆర్‌ఎస్ మండల శాఖ అద్వర్యంలో జరిగిన కృతజ్ఞత సభ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులు మన్నె జయేందర్ అద్వర్యంలో మండల కేంద్రంలోని సామ నర్సింహ్మారెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి సబితారెడ్డి మాట్లాడుతు ఇటీవల జరిగిన ఎన్నికలలో మహేశ్వరం నియోజకవర్గం ప్రజలు అదరించి శాసనసభ్యులుగా గెలిపించనందకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈవిజంలో మెజారిటీ ఎంత అనేది ముక్యం కాదని గెలిచామా లేదా అనేది ముఖ్య మన్నారు. మహేశ్వరం శాసనసభ్యులుగా మూడుసార్లు గెలిపించారని ప్రతిసారి రెట్టించిన ఉత్సాహంతో మెజారిటీ పెంచారని అదిచాలని పేర్కొన్నారు. ఇక మన లక్ష్యం జరుగబోయే ఏ ఎన్నికలైనా మెజారిటీ సాదించి సత్తాచాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బి జంగారెడ్డి, మార్కెట్‌కమిటీ చేర్మెన్ సురేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చేర్మెన్ డి

కృతజ్ఞత, సన్మాన సభలో మాట్లాడుతున్న సబితాఇంద్రారెడ్డి

చంద్రశేఖర్, పార్టీ నాయకులు చిర్రసాయిలు, లచ్చానాయక్, బాలకిషన్, మేఘనాద్‌రెడ్డి, అంజయ్యగౌడ్, లక్ష్మీనర్సింహ్మారెడ్డి, గణేష్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ఇందిర, జయమ్మ, అయా గ్రామాల ప్రజా ప్రతినిదులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో కాంగ్రెస్‌పార్టీ పతాకావిష్కరణలో పాల్గొన్న నాయకులు

ఘనంగా కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవం

ఘట్‌కేసర్, డిసెంబర్ 29, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్‌పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో వాసవీ టవర్స్ ఎదురుగా నాయకులు పార్టీ పతాకాన్ని ఎగురవేసి జైకాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. పార్టీ మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్ కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఆర్‌బిఎస్ సమన్వయకర్త అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్, కౌన్సిలర్ మల్లేశ్, మాజీ వార్డుసభ్యులు రాంరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జంగారెడ్డి, సొసైటీ మాజీ డైరక్టర్ నర్సింహ్మారెడ్డి, ఎన్‌ఎస్‌యుఐ మేడ్చల్ అధ్యక్షులు సాయిచరణ్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి కార్తీక్‌యాదవ్, మున్సిపల్ అధ్యక్షులు సంజీవరెడ్డి, నాయకులు మాధవరెడ్డి, నర్సింగ్‌రావు, సురేశ్‌గౌడ్, అబ్దుల్‌ఖయ్యూమ్, శ్రీనివాస్, గణేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ 6 గ్యారెంటీలతో ప్రజలకు సంక్షేమం: సుధీర్‌రెడ్డి

ఎన్‌ఎఫ్‌సీనగర్‌లో అభయహస్తం ధరఖాస్తుల పంపిణీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కౌన్సిలర్ సంగీత ప్రభాకర్‌రెడ్డి

ఘట్‌కేసర్, డిసెంబర్ 29, ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీల సంక్షేమ పథకాలతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 3వ వార్డు పరిధిలోని ఎన్‌ఎఫ్‌సీనగర్‌లో ఆయన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా స్థానిక కౌన్సిలర్ బొక్క సంగీత ప్రభాకర్‌రెడ్డి వార్డు అధికారులు 2, 3 వార్డు ప్రజలకు అభయహస్తం ధరఖాస్తులను పంపిణీ చేశారు. సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రజల అక్షాంక్షలు నెరవేర్చేందుకు కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన 6 గ్యారెంటీలను అమలు చేస్తున్నారని ప్రజలు ధరఖాస్తు చేసుకొని లబ్దిపొందాలన్నారు. మహాలక్ష్మి, గృహజ్యోతి, చేయూత, ఇందిరమ్మఇండ్లు, రైతుభరోసా పథకాలకు అర్హులైన ప్రజలు ధరఖాస్తు చేసుకునేలా ప్రజాప్రతినిధులు, నాయకులు చొరవ చూపాలన్నారు. మాజీ సర్పంచ్ వెంకటేశ్, మాజీ ఎంపిటిసి రమేశ్, మాజీ ఉపసర్పంచ్ శోభారాణి, మాజీ వార్డుసభ్యులు ప్రభాకర్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, వెంకట్‌నారాయణ, జంగారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవరెడ్డి, మల్లేశ్, సుధీకర్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, శ్రీను, సంతోష్ పాల్గొన్నారు.

ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీసీఈవో

ప్రజాపాలన పారదర్శకంగా ఉండాలి

-జడ్పీ సీఈవో దిలీప్‌కుమార్

షాబాద్, డిసెంబర్ 29, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని పారదర్శకంగా అమలు చేయాలని జడ్పీసీఈవో దిలీప్‌కుమార్ అన్నారు. శుక్రవారం షాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో డీఆర్డీవో పీడీ ప్రభాకర్‌తో పర్యవేక్షించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రభుత్వం ఆరు గ్యారంటి పథకాలను అమలు చేసేందుకు నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రజలకు అందుబాటులో దరఖాస్తు పత్రాలు ఉంచి, ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అభయ హస్తం గ్యారంటి పథకాలైన మహాలక్ష్మి, రైతుభరోసా, గృహాలక్ష్మి, చేయూత, ఇందిరమ్మ ఇళ్లకు దరఖాసు ్తలు తీసుకోవాలన్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో అనురాధ, ఎంపీవో హన ్మంత్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ సుబ్రహ్మణ్యేశ్వరి, నాయకులు తమ్మలి రవీందర్, పంచాయతీ కార్యదరి ్శ తదితరులు ఉన్నారు.

రైతులు మార్కెట్ యార్డును సద్వినియోగం చేసుకోవాలి : డిఎంవో

మార్కెట్ యార్డులో క్యారెట్ కొనుగోలు కేంద్రంను ప్రారంభిస్తున్న డిఎంవో ఛాయాదేవి, తదితరులు

చేవెళ్ల, డిసెంబర్ 29 ప్రభాతవార్త : రైతులు చేవెళ్లలో ఏర్పాటు చేసిన కూరగాయల, క్యారెట్ కొనుగోలు కేంద్రంను సద్వినియోగం చేసుకోవాలని డిఎంవో ఛాయాదేవి అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో సాయంత్రం కూరగాయల, కార్యరెట్ కేంద్రంను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...రైతులను కష్టాలను గుర్తించి చేవెళ్ల మార్కెట్ యార్డులో కూరగాయల అర్తి నిర్వహించేందుకు సంకల్పించామన్నారు. దీనిని వెంటనే ఆచరణలో పెట్టి అర్తిని ప్రారంభించామన్నారు. రానున్న రోజుల్లో మార్కెట్ మరింత విస్తరించనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెలక్షన్ గ్రేడ్ కార్యదర్శి అపర్ణ, మార్కెట్ కమిటి చైర్మన్ రంగారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింలు, పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, ముడిమ్యాల పీఏసీఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, స్థానిక సర్పంచ్ బండారు శైలజా ఆగిరెడ్డి, కమీషన్ ఏజెంట్లు మధుసూధన్‌రెడ్డి, రఘు,పాండు రంగారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు నర్సింహ్మారెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నగదు, సిసి కెమెరాల డివిఆర్‌లను ఎత్తుకెళ్లిన దొంగలు

కందుకూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త: మండల కేంద్రం చౌరస్తాలో బుదవారం రాత్రి వేరువేరు వ్యాపార సముదాయాలలో దొగలు పడి కొంత నగదు, నిత్యావుసర సరకులను దోచుకెల్లారు. బాదితుల స్తానికుల కథనం ప్రకారం కందుకూరు చౌరస్తాలోని జంగారెడ్డి ఫర్టిలైజర్ షాపతో పాటు రాము కిరాణషాపు యజమానులు యదావిదిగా బుదవారం సాయంత్రం వాపారాలను ముగించుకుని షటర్‌లు వేసి తాలాలు బిగించి ఇండ్లకు వెల్లిపోయారు. అనంతరం దొంగలు వారి శాపులలోకి వెల్లి నగదు తోపాటు కొన్ని వస్తువులను దోచుకెల్లినట్లు తెలిపారు. వేరువేరు ఘటనలలో సుమారు 50 వేల రూపాయల నగదు, వస్తువుల నష్టం వాటిల్లిందని వాపు పేర్కొన్నారు. ఈ రెండు శాపులలో యజమానులు ఏర్పాటు చేసిన సిసి కెమరాలకు సంబందించి సిసి పుటేజి డివిఆర్ లను చాకచర్యంగా ఎత్తుకెల్లారని ఇది తెలివైన వారిపనై ఉంటుందని వారు తెలిపారు. బాదితుల పిర్యాదుమేరకు కందుకూరు పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల పంపిణీ

ఘట్‌కేసర్, డిసెంబర్ 29, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీల సంక్షేమ పథకాల ధరఖాస్తులను రెండోరోజు అధికారులు పంపిణీ చేశారు. జనవరి 6 వరకు నిర్వహించే గ్రామసభల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు అభయహస్తం ధరఖాస్తులను అందజేస్తున్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, కమీషనర్ సాబేర్‌ఆలీ, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డిలతో పాటు కౌన్సిలర్లు పాల్గొని ప్రజలకు ధరఖాస్తులను అందజేశారు. ఈసందర్భంగా మున్సిపాలిటీలోని 18 వార్డులో వివిధ పథకాల కోసం మొదటి రోజు 1,503 ధరఖాస్తులు రాగా రెండో రోజు 1,533 ధరఖాస్తులను ప్రజలు అందజేశారు. ఘట్‌కేసర్ మండలంలోని 11 గ్రామపంచాయతీలలో శుక్రవారం 1,607 ధరఖాస్తులు 5 గ్యారెంటీల కోసం రాగా ఇతర సమస్యలపై మరో 425 ధరఖాస్తులు అందినట్లు ఎంపిడిఓ అరుణ తెలిపారు.

తగ్గిన నేరాలు..

-వచ్చే యేడాది సైతం నేరాలను తగ్గించేందుకు పోలీసు శాఖ కృషి
-కేసుల వార్షిక జాబితాను వెల్లడించిన జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి

వికారాబాద్,డిసెంబర్ 29, ప్రభాతవార్త: జిల్లాలో నేరాలు తగ్గాయని, గత యేడాదితో పోల్చితే ప్రస్తుతం సంవత్సరం 25 శాతం నేరాల సంఖ్య తగ్గిందని జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ కోటిరడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించి 2023 సంవత్సరానికి సంబంధించిన కేసుల జాబితాను వివరించారు. 2022 సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా 2,436 కేసులు నమోదు కాగా, 2023 లో 1838 కేసులు నమోదయ్యాయని ఎస్పీ తెలిపారు. గత యేడాది కంటే ప్రస్తుతం సంవత్సరం కేసుల సంఖ్య తగ్గిందని, వచ్చే యేడాది మరిన్ని కేసులు తగ్గించేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు. ప్రస్తుత సంవత్సరం దొంగతనాల కేసులు 2, పగటి దొంగతనాలు 6, రాత్రి దొంగతనాలు 63, మామూలు దొంగతనాలు 111, హత్యలు 25, ప్రమాద కేసులు 3, దొమ్మి కేసులు 4 నమోదైనట్లు పేర్కొన్నారు. కిడ్నాప్ కేసులు 63, రేప్ కేసులు 47, గొడవల్లో అవయవాలు దెబ్బతిన్న కేసులు 31, చిన్ని గొడవలకు సంబంధించిన కేసులు 351, చీటింగ్ కేసులు 117 నమోదు అయినట్లు తెలిపారు. నమ్మక ద్రోహం కేసులు 1, ఉద్దేశపూర్వక హత్య కేసులు 34, రోడ్డు ప్రమాద మృతుల కేసులు 174, రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కేసులు 121, సాధారణ రోడ్డు ప్రమాద కేసులు 7, ఇతర కేసులు 678 నమోదైనట్లు ఎస్పీ వివరించారు. ఇందులో ముఖ్యంగా మహిళలకు సంబంధించిన కేసులు గత సంవత్సరం 326 కేసులు నమోదు కాగా, ప్రస్తుత సంవత్సరం 303 మాత్రమే నమోదయ్యాయని తెలిపారు. దొంగతనాలు, పగటి దొంగతనాలు, రాత్రి దొంగతనాల వల్ల ఆస్తి నష్టానికి సంబంధించిన కేసులు గత సంవత్సరం 249 నమోదు కాగా, ప్రస్తుత సంవత్సరం 182 నమోదైనట్లు వివరించారు. వీటికి సంబంధించి గత యేడాది 42.54 శాతం రికవరీ చేయగా, ప్రస్తుత సంవత్సరం 55.81 శాతం రికవరీ చేసినట్లు ఎస్పీ తెలిపారు. జిల్లాలో టాస్క్‌ఫోర్స్ బృంధాన్ని ఏర్పాటు చేసి కల్తీ ఆహార పదార్థాల తయారీపై ఉక్కుపాదం మోపినట్లు గుర్తు చేశారు. క్రైం కంట్రోల్ స్టేషన్ ద్వారా రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచి నేరాల అదుపునకు కృషి చేయడం జరిగిందన్నారు. విద్యార్థినులు, మహిళలు

విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి

ఈవ్ టీజింగ్ గురికాకుండా చర్యలు తీసుకునేందుకు షీ టీమ్స్ ను సబ్ డివిజన్ల వారిగా ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ ద్వారా 222 మంది పిల్లలను కాపాడి వారిని బడి బాట పట్టించినట్లు తెలిపారు. రేప్, ఫోక్సో కేసుల బాధితులకు భరోసా సెంటర్ ద్వారా భరోసా కల్పించినట్లు తెలిపారు. కార్డెన్ సెర్చ్‌లు నిర్వహించి ప్రజలకు మేమున్నాం అంటూ పోలీసు శాఖ భరోసా కల్పించిందన్నారు. జిల్లా వ్యాప్తంగా నాకా బంధీ నిర్వహించి అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఈ మద్య జరిగిన అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నిబంధనలకు విరుద్దంగా నగదు తరలిస్తున్న రూ.4.35 కోట్ల నగదు, 22,56 లక్షల విలువ గల మద్యం, 22.90 లక్షల బంగారు ఆభరణాలు, 5.95 లక్షల విలువ గల గంజాయి ని పట్టుకోవడం జరిగిందని గుర్తు చేశారు. నిక్కచ్చిగా విధులు నిర్వహించి పోలీసు శాఖకు మంచి పేరు తెచ్చిన పోలీసు అధికారులకు రివార్డులు అవార్డు ఇవ్వడం జరిగిందని ఎస్పీ తెలిపారు. వచ్చే యేడాది సైతం ఇదే స్ఫూర్తితో ప్రతి పోలీసు పని చేసి నేరాల సంఖ్యను మరింత తగ్గించేందుకు కృషి చేయాలని, ప్రతి పోలీసు రివార్డు, అవార్డులు అందుకునేలా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సర వేడకలు నిర్వహించే రిసార్టు నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు శాఖ అనుమతి తీసుకోవడం తో పాటు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టరిత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు తలపెట్టకుండా ప్రజలు నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎఎస్పీ యు.రవీందర్‌రెడ్డి, డీటీసీ అడిషనల్ ఎస్పీ మురళిధర్, వికారాబాద్ డీఎస్పీ నర్సిములు, తాండూరు డీఎస్పీ జి.శేఖర్‌గౌడ్, పరిగి డీఎస్పీ కరుణసాగర్‌రెడ్డి, సీఐలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ దైవ చింతనను అలవర్చుకోవాలి

మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి.

మహేశ్వరంలో శ్రీ మావురాల ఎల్లమ్మ తల్లి విగ్రహప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

చేవెళ్ల, డిసెంబర్ 29 ప్రభాతవార్త : ప్రతి ఒక్కరూ దైవ చింతన ను అలవర్చుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మహేశ్వరం మండల కేంద్రంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ప్రచార కార్యదర్శి, మావురాల ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణ దాత కరోళ్ల యశోద చంద్రయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహా ప్రతిష్ట కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని అన్నారు. ప్రతి రోజు ఒక గంట సమయం కేటాయించి దైవ సన్నిధిలో గడపాలని తెలిపారు. చెడు ఆలోచనలు దరి చేరకుండా మంచి ఆలోచనలు పుట్టుకొస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రియాంక రాజేష్, బీఆర్‌ఎస్ పార్టీ మహేశ్వరం,కందుకూరు మండలాల అధ్యక్షులు రాజునాయక్ జయేందర్, ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు నర్సింహ్మ మార్కెట్ కమిటి చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఆనందం, శివగంగ దేవాలయ చైర్మన్ నిమ్మగూడం సుధీర్‌గౌడ్, బీసీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు మల్లేష్‌యాదవ్, నియోజకవర్గం కార్యదర్శి అంజయ్య, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ప్రభాకర్, నాయకులు యాదగిరి, రవీందర్‌నాయక్, నవీన్,అశోక్‌కుమార్, రాజేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలకు అర్హులు దరఖాస్తులు చేసుకోవాలి

కోట్‌పల్లి,డిసెంబరు 29, ప్రభాతవార్త; కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ప్రజా పాలనలో ఉన్న గ్యారెంటీలు మహాలక్ష్మి పథకం, రైత భరోసా పథకం, గృహ జ్యోతి పథకం, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకం,కు అర్హులైన వారు ప్రతి ఒక్కరు ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకోవాలని తహశీల్దార్ ఆశాజ్యోతి అన్నారు. శుక్రవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని బీరోల్, బార్వాద్‌తండా, అన్నసాగర్, బుగ్గపూర్ గ్రామాలల్లో ప్రజా పాలనలో దరఖాస్తులు స్వీకరించారు. మండల విద్యాధికారి చంద్రప్ప, ఎపీయం శివయ్య, ఆర్‌ఐ బాగ్యలక్ష్మి, ఏఈఓ నర్మద, లైన్‌మెన్ నరేష్, ఎంపీఓ డ్యానియెల్, ఏపీఓ ఏలిషా, ఏఈఓ సందీప్, సబ్ ఇంజనీర్ పావని,ఆర్‌ఐ రమేష్, సీవిల్ సప్లయ్ డిప్యూటీ తహశీల్దార్ పరుశురాం,జాతీయ గ్రామీణ ఉపాధిహామి టెక్నికల్ అసిస్టెంట్‌లు హరిప్రసాద్, శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ గీతిక, జూనియర్ అసిస్టెంట్ ప్రభాకర్, అశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు,

విద్యార్థుల విహారయాత్రకు అనుమతి లేదు మండల విద్యాధికారి చంద్రప్ప

**కోట్‌